
# రెవెన్యూ ఉన్నంతవరకు LRESS ఉంటుంది... TGEJAC చైర్మన్ లచ్చిరెడ్డి

**వనం నాగయ్య, కెరటం న్యూస్**

రాములోరి సన్నిధిలో సేవాకార్యక్రమాలకు శ్రీకారం.. రెవెన్యూ వ్యవస్థ ఉన్నంత వరకూ



ఎల్ఆర్ఈఎస్ఎస్ ఉంటుందని టీజీఈజేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి స్పష్టం చేశారు. శనివారం భద్రాచలంలో ల్యాండ్ రెవెన్యూఎంప్లాయిస్ సపోర్ట్ సర్వీస్ (ఎల్ఆర్ ఈఎస్ఎస్)లో భాగంగా శనివారం పలు సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టారు. ప్రధానంగా టీజీఈజేఏసీ చైర్మన్, డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా భద్రాచలంలోని భవిత పాఠశాలలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు పుస్తకాలు, పలకలు, పెన్నులు, ఫిజియో తెరఫీకి సంబందించిన సైకిల్ని అందించారు. ఆ తరువాత అదే పాఠశాలలో మొక్కలు నాటారు. అనంతరం 'బీఆర్ఈఏడీఎస్ పాఠశాలలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ప్రింటర్, వాటర్ ట్యాంక్, మిక్సీ, ఇన్వెర్టర్ మరియు బ్యాటరీ తదితర ముఖ్యమైన వస్తువులు అందించారు. ఈ సందర్భంగా వి.లచ్చిరెడ్డి మాట్లాడుతూ... సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలనే మంచి ఉద్దేశంతోనే ల్యాండ్ రెవెన్యూఎంప్లాయిస్ సపోర్ట్ సర్వీస్ (ఎల్ఆర్ ఈఎస్ఎస్)ను ప్రారంభించుకున్నామని అన్నారు. అదికూడా దక్షిణ అయోధ్యగా కీర్తి గడించిన భద్రాచలంలో ప్రారంభించుకోవడం ఆనందం కలిగిస్తోందన్నారు. మనం చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమానికి మద్దతు తెలిపేందుకు గాను అనేక మంది మనతో కలిసి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సమాజంలో మన అవసరం ఉన్న వారిని కలిసి వారికి అండగా నిలుద్దామని తెలిపారు. సేవ చేయాలనన ఆత్మ సంతృప్తి ఉండేలా ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. నిజమైన అవసరం ఉన్నవారికి మనం అండగా నిలుద్దామని అన్నారు. మనం ఏ సమాజం నుండి వచ్చామో అ సమాజానికి ఎంతో కొంత తిరిగి ఇచ్చేద్దామనే మంచి లక్ష్యంతో ల్యాండ్ రెవెన్యూఎంప్లాయిస్ సపోర్ట్ సర్వీస్ (ఎల్ఆర్ ఈఎస్ఎస్)ను తీసుకొచ్చామన్నారు. కాన్క్లేవ్ అంటే ఒక మంచి మానవతా విలువలు కలిగిన కార్యక్రమాన్ని చేపట్టే సమయంలో ఒక మంచి చర్చ జరగాలన్న ఆశయంతో కాన్క్లేవ్‌ను నిర్వహించుకుంటున్నామని లచ్చిరెడ్డి తెలిపారు. అలాంటి చర్చల ద్వారానే ఒక బృహత్తర కార్యం రూపుదాల్చుతుందన్నారు. కాన్క్లేవ్ అంటేనే సమాజంలో అవసరం ఉన్న వారిని గుర్తించి వారికి సేవ చేయాలన్నదే అసలైన ఉద్దేశం అన్నారు. ఉద్యోగులు తమ వద్దకు కాగితం రూపంలో వచ్చిన ఒక సమస్యను అత్యంత త్వరగా పరిష్కరించకపోతే ఆ కాగితమే వారికి ఉరితాడుగా మారుతుందన్నారు. భూముల విలువ పెరగడంతో మనిషి స్వార్థం కూడా పెరిగిందన్నారు. బ్లాక్ మెయిల్ చేసి రెవెన్యూ ఉద్యోగులను పనిచేయించుకోవాలనే ఆలోచన కలిగి ఉంటున్నారని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లోనే ఉద్యోగులు తగు జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అన్నారు. రెవెన్యూ ఉద్యోగులు వారి కుటుంబానికి, రెవెన్యూ శాఖకు గొప్ప పేరు తీసుకురావాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎంప్లాయిస్ హెల్త్ స్కీం దేశంలోనే నెంబర్‌వన్‌గా ఉంటుందని లచ్చిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భాగస్వామ్యంతో అత్యంత కీలకమైన ఈహెచ్ఎస్‌ను ప్రశేశపెడుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఉద్యోగుల ప్రతనిధులకు ఘనంగా సన్మానాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు టీజీటీఏ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు, భద్రాచలం తహసిల్దారు కోట రవికుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాల్లో టీజీటీఏ స్టేట్ ప్రెసిడెంట్ ఎస్ రాములు, టీజీటీఏ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ పూల్ సింగ్ చౌహాన్, ప్రెసిడెంట్ మహిళా విభాగం సిటీ యనిట్ హేమమాలిని, టీజీఆర్ఎస్ఏ స్టేట్ ప్రెసిడెంట్ బాణాల. రామిరెడ్డి, టీజీఆర్ఎస్ఏ స్టేట్ జనరల్ సెక్రెటరీ వి.బిక్షం, సీసీఎల్ఏ యనిట్‌కి సంబందించి రాంబాబు, చైతన్య, వెంకటేశ్వర్లు, జీపీఓల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు, జీపీఓల సంఘం తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ డా.అర్జున్, అలాగే ఖమ్మం, భద్రాద్రి మహబూ బాబాద్ జిల్లాలకు సంబందించి టీజీటీఏ, టీజీఆర్ఎస్ఏ, జీపీఓ అసోసియేషన్‌ల అధ్యక్షులు, కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు మామిడి అశోక్, గన్య, ఎంఏ రాజు, అభిరామ్, పూర్ణ, బుల్లిబాబు, రాంచంద్రం పాలడుగు మురళి, చల్ల శ్రీను, చీమల నాగేంద్ర బాబు, బాలమురళి, కోటి, బద్రు, రాజులు, రాజేష్, శ్రీరామ్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు. కాగా భద్రాచలం సీతారాముల ఆలయంలో లచ్చిరెడ్డికి ఈఓ సాదరంగా స్వాగతం పలికారు.

